ప్రజాశక్తి
శుక్రవారం 30 మే 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

నేడు జనకవరానికి విఎస్ఆర్ రాక

పొగాకు రైతులతో మాట్లాడనున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

ప్రజాశక్తి - పంగులూరు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం పంగులూరు మండలంలోని జనకవరంలో పర్యటించనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనకవరం గ్రామానికి చెందిన పొగాకు కౌలు రైతు తలపనేని శ్రీనాథ్ అప్పుల బాధ తట్టుకోలేక పురుగుమందు తాగి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. శ్రీనాథ్ కుటుంబాన్ని వి.శ్రీనివాసరావు పరామర్శిస్తారని, అనంతరం నల్లబర్లీ పొగాకు రైతులను కలిసి మాట్లాడతారని తెలిపారు.

వి.శ్రీనివాసరావు

నేడు పొగాకు వేలం కేంద్రంలో పరిశీలన

ఒంగోలు సిటీ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి బందం శుక్రవారం నాడు పొగాకు బోర్డు ఒంగోలు-2 వేలం కేంద్రం (త్రోవగుంట)లో పరిశీలించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జుజ్జూరు జయంతిబాబు, పమిడి వెంకటరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బృందంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రైతుసంఘం నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

శేషశాస్త్రి ఉద్యమ స్ఫూర్తితో

ప్రజాసమస్యలపై పోరాడాలి

4లో

రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి ఉప్పు భూములు

కార్పొరేట్ కంపెనీలకు

లీజుకు ఇచ్చే దిశగా కసరత్తు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా, చినగంజాం మండల పరిధిలో ఉప్పు పండించే భూములు అత్యధికంగా కేంద్ర ప్రభుత్వానికి చెందినవి. సదరు భూములను రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోకి తెచ్చుకొని వాటిని కార్పొరేట్ కంపెనీలకు లీజుకు ఇచ్చే దిశగా కసరత్తు జరుగుతోంది. జిల్లాలో చినగంజాం మండల పరిధిలో 3 వేల ఎకరాల వరకు ఉప్పు పండించే భూములు ఉన్నాయి. ఇందులో గతంలో 650 ఎకరాలను ఉప్పు తయారీ సంస్థ అయిన స్నో వైట్ సాల్ట్స్ అనే సంస్థకు లీజుకు ఇచ్చారు. అయితే సదరు లీజు కాలపరిమితి ఐదేళ్ల క్రితమే ముగిసింది. అప్పటి నుంచి ఈ భూములను ఎవరు లీజుకు తీసుకోనందున ఖాళీగానే ఉన్నాయి. మిగతా భూములను స్థానిక రైతులు లీజుకు తీసుకుని ఉప్పు సాగు చేస్తున్నారు.

చినగంజాంలో మూడు సొసైటీల కింద రైతులు ఉప్పు పండిస్తూ వచ్చారు. వంద ఎకరాల వరకు ఒక కేటగిరిలో, 10 ఎకరాలు చొప్పున కొందరు రైతులు, చిన్న రైతుల లీజులో ఒకటి, రెండు ఎకరాల చొప్పున ఉప్పు పండించే భూములు ఉన్నాయి. అయితే అకాల వర్షాలు, ప్రకృతి అనుకూలించక ఉప్పు దిగుబడులు గణనీయంగా తగ్గిపోవడంతో అత్యధికంగా రైతులు ఉప్పు సాగుకు వెనకాడుతూ వచ్చారు. ఈ కారణంగా దాదాపు రెండు వేల ఎకరాలకు పైగా ఉప్పు పండించే భూములు నిరుపయోగంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం అధీనంలో ఉన్న ఈ భూములను రాష్ట్ర ప్రభుత్వం బదలాయింపు చేసుకుని వీటికి ఉన్న అన్ని రకాల లీజులు రద్దు చేసి కార్పొరేట్ కంపెనీలకు లేదా స్థానికంగా పరిశీలనలో ఉన్న ఓడల మరమ్మతు కేంద్రానికి లీజుకు ఇచ్చే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. సముద్రతీరంలో ఉన్న ఈ ఇసుక భూములు జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అతి ఖరీదైన భూములుగా ఉన్నాయి. ఈ ప్రాంతంలోని రైతులు సదరు భూముల్లో ఉప్పు పండించే విషయమై అనాసక్తితో ▶ 2లో

బాపట్లలో మహిళకు కరోనా

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణంలో మున్నంవారిపాలెం ప్రాంతంలో ఓ మహిళకు కరోనా పాజిటివ్ సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులో ఉంటున్న తమ కుమార్తె వద్దకు వెళ్లింది.. అక్కడి జిజిహెచ్‌లో ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కరోనా పాజిటివ్ అని డాక్టర్లు తేల్చారు. అనంతరం ఆమె నేరుగా ఎవరికీ చెప్పకుండా బాపట్లకు వచ్చేసింది. గుంటూరులో వైద్యులు ఆమె కోసం వాకబు చేశారు. ఆమె బాపట్ల వచ్చిందని తెలిసిన వెంటనే గుంటూరు నుంచి వైద్యులు బాపట్లకు వచ్చి ఆమెను గుంటూరు ఆస్పత్రికి తీసుకెళ్లారు. దీంతో బాపట్ల ప్రాంతంలో ఆమెను కలిసిన పలువురికి శుక్రవారం కరోనా పరీక్షలు నిర్వహించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రాణాలు బలిగొన్న అతి వేగం..

దెబ్బతిన్న కారు

- కారు బోల్తా పడి ముగ్గురు దుర్మరణం
- మృతులు ముగ్గురూ తోడికోడళ్లే..
- మేదరమెట్ల, బ్రమరా వెంచర్ వద్ద ఘటన



మృతిచెందిన ఝాన్సీరాణి, సరస్వతికుమారి

మృతిచెందిన సూర్యకుమారి

ప్రజాశక్తి-మేదరమెట్ల, బాపట్ల జిల్లా

అతివేగం ముగ్గురి ప్రాణాలను బలిగొంది. మితిమీరిన వేగంతో దూసుకొస్తున్న కారు బోల్తా పడటంతో తోడికోడళ్లయిన ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారు. కారు బోల్తా పడిన ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతిచెందగా.. ఇద్దరు గాయపడిన ఘటన బాపట్ల జిల్లా, మేదరమెట్ల జాతీయ రహదారిపై గురువారం జరిగింది.

తెనాలికి చెందిన ముగ్గురు తోడికోడళ్లు కన్నెగంటి ఝాన్సీరాణి(60), కన్నెగంటి సూర్యకుమారి(62), కన్నెగంటి సరస్వతికుమారి(65), పర్చూరుకు చెందిన క్రిష్టంశెట్టి పార్వతి కారులో అరుణాచలం వెళుతున్నారు. కారును ఝాన్సీరాణి కుమారుడు నాగార్జున అతివేగంగా నడుపుతున్నాడు. మేదరమెట్ల బ్రమరా వెంచర్ వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టి పల్టీలు కొట్టింది. దీంతో కారులో ఉన్న ఝాన్సీరాణి, ▶ 2లో

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులు

రాష్ట్రంలో ఆటవిక రాజ్యం

- తెనాలి సిఐల పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- ఖాకీల దాష్టీకాన్ని నిరసిస్తూ దళిత సంఘాల ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

దళిత మైనారిటీ యువకులను నడిరోడ్డుపై అత్యంత పాశవికంగా హింసించిన తెనాలి సిఐలు ఇద్దరిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి.. అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఐక్యవేదిక గురువారం నాడు డిమాండ్ చేసింది. ఇటీవల తెనాలిలో ఒక కేసులో నిందితులైన ముగ్గురు యువకులను నడిరోడ్డుపై అత్యంత క్రూరంగా లాఠీలతో హింసించిన ఘటనపై పోలీస్ అధికారులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రకాశం భవన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ తెనాలిలో మంత్రి నాదెళ్ల మనోహర్ నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహం తొలగించే అంశంలో యువకులకు, పోలీసులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుందన్నారు. దానిని మనసులో పెట్టుకుని పోలీసులు మంత్రి అండతో ఆ యువకులను అత్యంత పాశవికంగా హింసించినట్లు పేర్కొన్నారు. యువకులపై రౌడీషీట్ ఓపెన్ చేసి ఈ దుశ్చర్యకు పాల్పడ్డట్టు ▶ 2లో

కొనసాగుతున్న శిక్షణా తరగతులు

కార్యదర్శి ఆదిలక్ష్మి అకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు ప్రయోజనకరంగా వేసవి శిక్షణ తరగతులు గ్రేడ్-1 గ్రంథపాలకుడు జివి శివారెడ్డి సారథ్యంలో కొనసాగుతున్నాయి. ఈ శిక్షణ తరగతుల నిర్వహణ తీరుపై జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి కథలు చెప్పించడం, చిత్రలేఖనం, చదరంగం, సిహెచ్ తిరుపాలయ్య హ్యాండ్ రైటింగ్‌పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వచ్చే జూన్ 4వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమం జరగనుంది.

రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి 'ఉప్పు' భూములు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. ఈ కారణంగానే వేల ఎకరాల ఉప్పు పంట భూములు చాలాకాలంగా నిరుపయోగంగా ఉన్నాయి. గంపగుత్తగా ఈ భూములను పెద్ద కంపెనీలకు లీజు ఇవ్వడం వల్ల.. వారు ఇతరంగా ఈ భూములు ఉపయోగించే పరిస్థితి ఉంది. దీని వల్ల జిల్లాలో సహజసిద్ధంగా ఉన్న ఉప్పు పండించే భూములు అన్యాక్రాంతం పాలయ్యే పరిస్థితి నెలకొంది.

ఇటీవల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి జిల్లాలో ఉన్న ఉప్పు భూములను పరిశీలించి, వాటికి మార్కెట్ ధరలను నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఉప్పు భూముల పరిశీలన, ధరల నిర్ధారణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇందుకోసం జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా పరిధిలోని చిన్నగంజాం మండలంలో 2,486 ఎకరాల భూములు సాల్ట్ కమిషన్ అధీనంలో ఉన్నాయని, ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆ భూములను సర్వే చేసి, ఆ భూమి ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీలో ఉన్న జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారి జి సాయితేజ, చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, చిన్నగంజాం తహశిల్దార్ జె ప్రభాకరరావు, అమ్మనబ్రోలు సబ్ రిజిస్ట్రార్ ఆర్ చంద్రశేఖరరెడ్డి గత వారం చినగంజాం మండలం రామచంద్రానగర్, కొత్తపాలెం గ్రామాల పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించారు.చినగంజాం సర్వే నెంబరు 608లో ఉన్న 2,486 ఎకరాల ఉప్పుభూములను, సంబంధించిన మ్యాపులు, దస్త్రాలను పరిశీలించారు. ఆ ప్రాంతంలో మార్కెట్ ధంలు, సాల్ట్ భూముల విలువను నిర్ధారణ చేస్తూ ధరలపై నివేదికను కలెక్టర్‌కు ఇవ్వనున్నారు. ఉప్పు భూముల ధరల నిర్ధారణ అనంతరం సదరు నివేదికను రాష్ట్రప్రభుత్వానికి పంపి ఆ భూములను కేంద్రం నుంచి రాష్టానికి బదలాయింపు చెయ్యనున్నారు.

ప్రాణాలు బలిగొన్న అతివేగం

(మొదటిపేజీ తరువాయి)

సూర్యకుమారి, సరస్వతికుమారి అక్కడికక్కడే మృతి చెందారు. పార్వతి, నాగార్జునకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటన స్థలాన్ని అద్దంకి రూరల్ సీఐ డి.మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్ఐ షేక్ మహమ్మద్ రఫీ, పోలీస్ సిబ్బంది పరిశీలించి.. కేసు నమోదు చేశారు. క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

అధికారులకు సూచనలిస్తున్న కరణం వెంకటేశ్

అధికారులను అప్రమత్తం చేసిన కరణం వెంకటేష్

రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో అదే మార్గంలో ప్రయాణిస్తున్న చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ తన వాహనాన్ని ఆపి 108కు, నేషనల్ హైవే వారికి సమాచారం ఇచ్చారు. అధికారులను అప్రమత్తం చేసి క్షతగాత్రులను త్వరితంగా రిమ్స్‌కు తరలించేలా చూశారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసులు

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసులు

ప్రజాశక్తి-దొనకొండ

రైతుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అందిస్తూ ప్రోత్సహిస్తుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని ఆరవల్లిపాడు, తెల్లబాడు గ్రామాల్లో గురువారం జరిగిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో నిర్వహించిన ప్రీ-ఖరీఫ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులకు అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయపరంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కృషి విజ్ఞానకేంద్రం సమన్వయకర్త డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యే రైతులు ముందుగా పొలాలను లోదుక్కులు చేపట్టాలని దానివలన భూమి నుంచి ఆశించే వేరుతెగుళ్ల నుంచి పంటలను రక్షించుకోవచ్చన్నారు. కలుపును కూడా సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. పశుసంవర్ధకశాఖ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.షణ్ముగం మాట్లాడుతూ పశువుల్లో సీజనల్‌గా వచ్చే వ్యాధులు, వాటి యాజమాన్య పద్ధతులు, కోళ్ళ, గొర్రెలు, మేకలు తదితర పశువుల పెంపకం యాజమాన్య పద్ధతులను వివరించారు. పలువురు రైతులు వ్యవసాయపరమైన అనేక సమస్యల గురించి అధికారులకు వివరించారు. పలువురు అధికారులు వారి శాఖల పరిధిలో ప్రభుత్వం అందించే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కెవీకె నోడల్ ఆఫీసర్ సంధ్యారాణి, మండల వ్యవసాయాధికారి లక్ష్మీనారాయణ, పలువురు వ్యవసాయశాఖ అనుబంధ అధికారులు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

యథేచ్ఛగా ప్రభుత్వ భూముల కబ్జా

పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడు మండలంలో ప్రభుత్వ భూములను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. ఇటీవల కాలంలో గంగదొనకొండ గ్రామంలో రిలయన్స్ గ్యాస్ కంపెనీ కోసం 600 ఎకరాల ప్రభుత్వ భూమిని రిలయన్స్ కంపెనీకి ప్రభుత్వం కేటాయించింది. ఆ భూమి మాదంటే మాదంటు ఫారెస్ట్, రెవెన్యూ శాఖల వివాదాల మధ్య ఆగిపోయింది. ఇదే అదనుగా కొంతమంది ఆక్రమణదారులు ఆ భూమిని ఆనుకొని పొట్లపాడు రెవెన్యూ గ్రామంలో 50 నుంచి 60 ఎకరాల మధ్య ప్రొక్లయిన్లు పెట్టి ట్రాక్టర్లతో భూమిని బాగు చేశారు. దీనిపై అనేక దినపత్రికలలో కథనాలు రావడంతో రెవెన్యూ అధికారులు మేల్కోని ఇది ప్రభుత్వ భూమి అంటూ



ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన బోరు

ఈ భూమిని ఆక్రమించుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటన చేశారు. గత 4 రోజుల క్రితం మండలంలోని పెద్దవరం గ్రామంలో సర్వే నెం. 306లో 70 ఎకరాల భూమిని క్రిష్ణా జిల్లా, నందిగామ ప్రాంతానికి చెందిన కొందరు వినుకొండకు చెందిన ఒక బ్రోకరు ద్వారా కొనుగోలు చేసి ఆ భూమిలో బోర్లను వేసి సాగు చేయడానికి ప్రయత్నాలు చేయగా గ్రామస్తులు అడ్డుకొని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు బోరు బండ్లను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని ఇది అమ్మడానికి ఎటువంటి హక్కులు లేవని, గ్రామస్తులే సాగు చేసుకోవాలని అధికారులు తెలిపారు. మండలంలో కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూములు యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతుంటే రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారు. దీనిపై కురిచేడు తహశీల్దారు బి.రజినీ కుమారిని వివరణ కోరగా ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్న విషయం మా దృష్టికి వచ్చిన వెంటనే అడ్డుకుంటున్నామని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.

రాష్ట్రంలో ఆటవిక రాజ్యం.!

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. రౌడీషీట్ ఉన్న వారందరిపై పోలీసులు ఇదే తీరుగా ప్రవర్తిస్తున్నారా.? అని ప్రశ్నించారు. చింతమనేని ప్రభాకర్ మొదలు.. కేంద్ర మంత్రిపై అనేక కేసులున్నాయని, జగన్, చంద్రబాబు, జైలు కెళ్లారని, అమిత్‌షా రాష్ట్ర బహిష్కరణకు గురయ్యారని, అటువంటి వారు ఎంఎల్‌ఏలుగా, మంత్రులుగా చట్టసభల్లో ఉన్నారని, చట్టం అందరికీ సమానం అనే విషయం గుర్తించాలని హితవు పలికారు. రాష్ట్రంలో హింసాత్మాక ఘటనల సంస్కతి తాలిబాన్‌ను తలపిస్తున్నట్లు ఆరోపించారు. ఈ అంశంపై మానవహక్కుల సంఘం సుమోటోగా కేసు నమోదు చేయాలని, తెనాలి 2 టౌన్ సీఐ రాములు నాయక్, 3టౌన్ సీఐ ఎస్ రమేష్‌బాబుపై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు ఆటవిక రాజ్యం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులుపై జరుగుతున్న అఘాయిత్యాలపై కూటమి ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. తెనాలి దళిత మైనార్టీ యువకులను చట్ట విరుద్ధంగా అత్యంత క్రూరంగా హింసించిన ఇద్దరు సీఐలపై మానవ హక్కుల సంఘం సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఘటనలు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలను తలపిస్తున్నాయని ఆరోపించారు. మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లుబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ దళితులపై దాడులు జరుగుతుంటే ఈ రాష్ట్రం లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఉన్నారా? లేరా? అని ప్రశ్నించారు. దళితులకు న్యాయం చేయలేని దళిత మంత్రిని మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల ఉద్యోగ సంఘ జేఏసీ కన్వీనర్ కె.ఏడుకొండలరావు, కెవిపిఎస్ నాయకులు వి.మోజస్, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా పేరు దొప్పలపూడి అశోక్ కుమార్ బాపట్ల జిల్లా పర్చూరు మండలం అడుసుమల్లి గ్రామ నివాసిని. మాయొక్క భూమికి సంబంధించిన దస్తావేజు నంబరు 461/2007 గల ఒరిజినల్ దస్తావేజులు తేది:26-05-2025న అడుసుమల్లి నుంచి పర్చూరు జిరాక్స్ కోసం వస్తున్న సమయంలో పోయినవి. ఎంత వెతికిననూ దొరకలేదు, దయచేసి ఎవరికైనా దొరికిన యెడల పర్చూరు మండల పోలీస్ వారికి కాని, ఈక్రింద మాచిరునామాలో కానీ అందచేయగలరు.

చిరునామా :
దొప్పలపూడి అశోక్ కుమార్
S/o దొప్పలపూడి రోశయ్య
ఫోన్ - 9989441717
అడుసుమల్లి గ్రామం,
పర్చూరు మండలం,
బాపట్ల జిల్లా,
ఆంధ్రప్రదేశ్ - 523169

IN THE COURT OF THE MACT HONABLE VII th Add District Judge Of Eluru W.G.Dist.

M.V.O.P.No. 212/2024

Between:
Badiganti Durga Rao and Another ...Petitioners
And
Gorentla Rambabu and Others ...Respondents

R2. Bhimani Sirisha,
W/o. Subhramanyam, Owner of the 2-Wheeler Motor Vehicle, Activa 5G Bike With reg num :- AP27BZ4718, Female, Hindu, D.No: 0-0, Modepalli, Addanki, Prakasam District, Andra Pradesh, Pin. 523201.

మీరు పైన తెలిపిన M.V.O.P 212/2024 లో పైన తెల్పిన 2వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పైన తెల్పిన VII th Addi District Judge ఏలూరు వారి కోర్టు వారి యొక్క ఉత్తర్వుల ప్రకారం మీకు **ది. 20-06-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరు కావలెను. లేని యెడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Yeleti Manoharam,
Eluru — Advocate, Eluru
Dt: 21-05-2025 — Cell: 98492 34161

కలికివాయిగ్రామ పంచాయతీ - శింగరాయకొండ
కలికివాయ గ్రామపంచాయతీ - కార్యాలయం
టెండర్ ప్రకటన — తేదీ:21-5-2025

ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలంలోని కలికివాయి గ్రామపంచాయతీ నందు 01-07-2025 నుంచి 30-6-2026 వరకు ఈ దిగువ తెలిపిన వరుస నెంబర్ 1 నుంచి మూడు వరకు గల పనులు నెలవారి కాంట్రాక్టు పద్ధతి పై చేయుటకు గాను సీల్డ్ టెండర్లు తేదీ 16-06-2025 మధ్యాహ్నం 12 గంటలకు ఈ కార్యాలయం నందు ఈ దిగువ సంతకం దారుని చే గానే వారి వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును అదేరోజు మధ్యాహ్నం 12.30 నిమిషాలకు హాజరైన టెండర్లు దారుల సమక్షంలో టెండర్లు తెరవబడును ఆసక్తిగలవారు ఈ కింది వివరములు ప్రకారం టెండర్ ధర వత్తు చెల్లించి రసీదును టెండర్ షెడ్యూల్ కు జతపరచవలెను. ఏ కారణము చొప్పకుండా టెండర్లు వాయిదా వేయుటకు రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు ఇతర వివరములకు ఈ కార్యాలయం పనిచేయవలయందు అడిగి తెలుసుకోనవచ్చును.

వ.నెం	వివరములు	ధరావత్తు
1	కలికివాయ గ్రామపంచాయతీ ఏరియాలో తేది:01-07-2025 నుంచి 30-06-2026 వరకు పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు నెలవారి కాంట్రాక్ట్ పద్ధతిపై ఇద్దరు పని చేయుటకు	రూ.100/-
2	కలికివాయ గ్రామపంచాయతీ ఏరియాలో తేదీ 1-07- 2025 నుంచి 30-06-2026 వరకు PWSS వాచ్ మెన్ పనులు నిర్వహించుటకు నెలవారి కాంట్రాక్టు పద్ధతిపై ఒకరు పనిచేయుటకు..	రూ.100/-
3	కలికివాయ గ్రామపంచాయతీ ఏరియాలో తేదీ.01-07-2025 నుంచి 30-06-2026 వరకు PWS స్కీం టర్న్ కాక్ పనులు నిర్వహించుటకు నెలవారి కాంట్రాక్టు పద్ధతిపై ఒకరు పని చేయుటకు..	రూ.100/-

షరతులు :
1) ఒక సంవత్సరం కాలమునకు 01-07-2025 నుంచి 30-06-2026 వరకు మాత్రమే అమలులో ఉండును
2)కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయు వారిని గ్రామపంచాయతీ సిబ్బందిగా పరిగణించబడరు
3)గ్రామపంచాయతీ నిధులు ఉన్నప్పుడు మాత్రమే పేమెంట్ చేయబడును
4)పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం//-
యు.అరుణ కుమారి, పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ కలికివాయ, శింగరాయకొండ మండలం
ప్రకాశం జిల్లా

రైతుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

వైసిపి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి-శింగరాయకొండ

కూటమి ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాట మాడుతుందని, ఆ రైతులకు న్యాయం చేసేందుకు వైసిపి పోరాటాలకు సిద్ధమవుతుందని వైసిపి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శింగరాయకొండలోని మాజీ మంత్రి, వైసిపి కొండపి నియోజక ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి వైసిపి నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. పంట ఉత్పత్తులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. పొగాకు 70 శాతం ప్రకాశం జిల్లాలోనే పండుతుందన్నారు. ప్రత్యేకించి కొండేపి నియోజక వర్గంలో

మాట్లాడుతున్న బత్తుల బ్రహ్మానందరెడ్డి

ఎక్కువగా పండుతుందని తెలిపారు. అలాంటి పొగాకు గిట్టుబాటు ధర లేకుండా చేశారన్నారు. రైతులు అల్లాడిపోతున్నట్లు తెలిపారు. 170 మిలియన్ల పొగాకు పండించాలని అధికారులే చెప్పారన్నారు. పండించమని చెప్పి తర్వాత కొనుగోలు చేయకపోవడం రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. కేవలం గత ఏ గ్రేడ్ పొగాకును కొనుగోలు చేసి మిగతా పొగాకును వదిలేసినట్లు తెలిపారు. ఏ గ్రేడు 10 శాతం ఉంటే, 90 శాతం బి,సి గ్రేడ్లుగా విభజించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. రైతుల గురించి పట్టించుకోకుండా కేవలం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసుకుంటూ పోతుందన్నారు. మెడికల్ కాలేజీల పనులను ఆపేశారని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ప్రతి వైసిపి కార్యకర్తకు న్యాయం చేస్తామన్నారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, చింతపల్లి హరిబాబు, పిన్నిక శ్రీనివాసులు, బి.కోటేశ్వరరావు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ సుల్తాన్, రాష్ట్ర నాయకుడు పఠాన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకులను బహిరంగంగా కొట్టిన

పోలీసులపై చర్యలు తీసుకోవాలి

ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-శింగరాయకొండ

తెనాలి పట్టణంలో దళిత యువకులను నడిరోడ్డుపై బహిరంగంగా పోలీసులు కొట్టడాన్ని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.మోహన్, జైభీమ్ పీపుల్స్ జేఏసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కొండలరావు, ముస్లిం జేఏసీ నాయకులు జావేద్ ఖండించారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దళిత యువకులను చిత్రహింసలు పెట్టిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెనాలి పట్టణంలోని అయితానగర్‌కు చెందిన ముగ్గురు దళిత యువకులను ఏప్రిల్ 25న అర్ధరాత్రి సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రాత్రంతా కస్టడీలో పోలీసులు చిత్రహింసలు పెట్టినట్లు తెలిపారు. అంతటితో అగకుండా మరుసటి రోజు పోలీస్ స్టేషన్ సమీపంలో నడిరోడ్డుపై రాకేష్, జాన్ విక్టర్, బాబులాల్ అనే యువకుల మోకాళ్లపై బూట్ల కాళ్లతో తొక్కి పట్టి యువకుల అరికాళ్లపై సిఐ రాములు, ఎస్ఐ రమేష్‌బాబు లాఠీలతో కొట్టినట్లు తెలిపారు. ఆ యువకులు నేరం చేసి ఉంటే చట్టపరంగా అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు పోలీసులకు లేదని విమర్శించారు. మే 25 సోమవారం 25న ఈ వీడియో వైరల్ అయిన తర్వాత దళితుల యువకులపై రౌడీషీట్ అప్పటికప్పుడు ఓపెన్ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

వచ్చిన తర్వాత పిఠాపురం నియోజకవర్గంలో దళితులను బహిష్కరించినట్లు తెలిపారు. దళితులను బహిష్కరించిన వారిని ఇప్పటి అరెస్టు చేయలేదన్నారు. జరుగుమల్లి మండలం బిట్రగుంట గ్రామంలో గత నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటం ఊరేగింపును అగ్రకుల ఉన్మాదులు అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై దళిత యువకులు జరుగుమల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇంత వరకూ నిందితులను అరెస్టు చేయలేదని వారు ఆ ఆగ్రహం వ్యక్తం చేశారు. కందుకూరు మండలం దప్పలంపాడు గ్రామంలో దళితులపై అగ్రకుల ఉన్మాదులు మూకుమ్మడిగా అర్ధరాత్రి సమయంలో దాడి చేస్తే రాజీ చేసినట్లు తెలిపారు. గ్రామంలోని మాదిగలపై దాడి చేసిన అగ్రకుల ఉన్మాదులను అరెస్టు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.సుధాకర్, చొప్పర మోహన్‌రావు, కుసుమతి శివకోటయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫామ్ బజార్ ఏర్పాటుకు వాహనం కొనుగోలు

ప్రజాశక్తి-మద్దిపాడు

రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య నిధులతో మొబైల్ ఫామ్ ఏర్పాటుకు వాహనాఇ్న కొనుగోలు చేసినట్లు ఎపిఎం కాకుమాను సుబ్బారావు తెలిపారు. ఒంగోలులోని టాటా షోరూం టాటా ఇంట్ర వి50 గోల్డ్ మోడల్ వాహనాన్ని డిఆర్ డిఎ పిడి టి నారాయణ ఆధ్వర్యంలో గురువారం కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎపిఎం సుబ్బారావు మాట్లాడుతూ ఎస్‌సిఇఆర్‌పి ఆదేశాల ప్రకారం మండలంలోని రైతుల పండించిన కూరగాయలు, ఆకుకూరలు,

డిఆర్‌డిఎ పీడీ నారాయణ, ఎపిఎం సుబ్బారావు

చిరుధాన్యాలు, పండ్లు అమ్మకాలు చేసుకునేందుకు రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య నిధుల నుంచి ఈ వాహనాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ వాహనాన్ని ఫ్రాబ్రికేషన్ వర్క్ నిమిత్తం విజయవాడకు తరలించినట్లు చెప్పారు. జూన్ 12న విజయవాడలో సిఎం చంద్రబాబు నాయుడు చేతుల మీద ఈ వాహనాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఒ సిసి ప్రేమానందం, ఎఫ్‌పిఒ ఎపిఎం నారాయణ, ఎఫ్‌పిఒ, బిఒడి మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

పొగాకు ధరలు ఆశించిన మేర లేవు. అయినప్పటికీ 25శాతం బేళ్లను తిరస్కరిస్తున్నారు. రీజియన్ పరిధిలో గురువారం 5,337 బేళ్లు అమ్మకానికి వచ్చాయి. అందులో 3,873 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 1,464 బేళ్లను (25శాతం) తిరస్కరించారు. బ్లాక్‌సాయిల్ పరిధిలోని ఒంగోలు-1,2, వెల్లంపల్లి, టంగుటూరు, కొండపి వేలం కేంద్రాలకు 3,426 బేళ్లు అమ్మకానికి తెచ్చారు.అందులో 2,397 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 1,029 బేళ్ల తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.280, అత్యల్పధర రూ.200, సరాసరి ధర రూ.241.83 పైసలు పలికింది. లైట్ సాయిల్ పరిధిలోని పొదిలి, కనిగిరి, కందుకూరు-1,2 కలిగిరి, డిసిపల్లి వేలం కేంద్రాలకు 1,911 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1,476 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 435 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.280, అత్యల్ప ధర రూ.200, సరాసరి ధర 243 .76 పైసలు పలికింది.

రేషన్‌దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు గ్రామంలోని 16వ నెంబర్ రేషన్ దుకాణాన్ని తహశీల్దారు నారాయణరెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ జూన్ 1 నుంచి రేషన్ షాపుల వద్దే లబ్దిదారులకు రేషన్ సరుకులు ఇవ్వా లన్నారు. రేషన్ దుకాణం వద్ద రాలేని వద్ధులు, వికలాంగులకు వారి ఇంటి వద్దకు డీలర్లు వెళ్లి రేషన్ పంపిణీ చేస్తారని తెలిపారు. కార్డుదారులు వచ్చిన తర్వాత వెంట వెంటనే రేషన్ ఇచ్చే విధంగా లేటు లేకుండా చూడాలని తెలిపారు. రేషన్ దుకాణాలకు అధికారులు తనిఖీలకు వస్తారని అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ తహశీల్దారు వెంట ఆర్ఐ రమణయ్య, విఆర్ఒ, ఇతర సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు నీతి కథలు చెబుతున్న మానస లక్ష్మీ ప్రియ

ఉల్లాసంగా వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరం ఉల్లాసంగా సాగుతుంది.. శిక్షణా తరగతల్లో భాగంగా గురువారం తెలగతోటి సామ్యూల్ టీతో పదాల గురించి వివరించారు. ఎత్తు బరువు ఆధారంగా ఆరోగ్యం ఎలా ఉంటుందనే విషయం గురించి వివరించారు అమరా మానస లక్ష్మీప్రియ విద్యార్థులకు చిన్న పేపర్ సహాయంగా క్విజ్ నిర్వహించారు.చిన్న,చిన్న నీతి కథలు గురించి చెప్పారు అనంతరం విద్యార్థుల చేత వివిధ రకాల ఆటలు ఆడించారు ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువుల దాహార్తి తీరుస్తున్న 'నీటి తొట్టి'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం : మండల పరిధిలోని మొగుళ్లపల్లి గ్రామంలో పల్లె పండుగలో భాగంగా రూ.33,247 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులతో పశువుల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టి నిర్మించారు. ఈ నీటి తొట్టి పశువులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. మొగుళ్లపల్లి గ్రామానికి అటవీ ప్రాంతం ఆనుకొని ఉంది. ఆ ప్రాంతంలో మంచినీటి వనరులు లేవు. దీంతో పశు పోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువుల దాహార్తి తీర్చేందుకు నానా పాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన పశువుల నీటి తొట్టి గేదెలు, ఎద్దులు, ఆవులు, గొర్రెలు, మేకలు దాహార్తి తీర్చేందుకు ఉపయోగపడుతోంది.

శేషశాస్త్రి ఉద్యమస్ఫూర్తితో ప్రజాసమస్యలపై పోరాడాలి

శేషశాస్త్రి స్మారక సభలో ఉమ్మడి కమ్యూనిస్టు నేతలు

చివుకుల శేషశాస్త్రి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

కార్మికులు, కర్షకుల్ని సంఘటిత పరిచి తరతరాలుగా బానిసత్వంలో సతమతం అయ్యే వారికి చైతన్య స్వరూపం కలిగించి వారి హక్కుల కోసం పోరాటాల్లో అగ్రగామిగా నిలిచిన కామ్రేడ్ చివుకుల శేషశాస్త్రి మరణించి 75ఏళ్లైనా ప్రజల్లో ఆయన ఆశయాలకు మరణం లేదని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ అన్నారు. శేషశాస్త్రి స్మారక కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ వద్దగల చివుకుల శేషశాస్త్రి సెంటరులో గురువారం నిర్వహించిన శేషశాస్త్రి 75వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన శేషశాస్త్రి స్మారక సభలో ఆయన మాట్లాడారు. సభకు శేషశాస్త్రి స్మారక కమిటీ కన్వీనర్ కారుమంచి విజయ కుమార్ అధ్యక్షత వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ ఏడున్నర దశాబ్దాల తర్వాత శేషశాస్త్రిని స్మరించుకుంటున్నామంటే అప్పట్లో ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమించిన విప్లవకారుడు శేషశాస్త్రి అన్నారు. నేటి ఆయన స్మరణ ప్రజల హక్కులకై ప్రాణాలర్పించిన కమ్యూనిస్టు ఉద్యమకారులందరిని స్మరించుకున్నట్లేన న్నారు. ఎందరో పుడతారు మరణిస్తారు కాని కొందరు మాత్రం ప్రజల్లో నిరంతరం జీవించే ఉంటారని అన్నారు. వారిలో చివుకుల శేషశాస్త్రి ఒకరు అన్నారు. శేషశాస్త్రి భౌతికంగా లేకపోయినా ఆయన స్ఫూర్తి నేటి తరానికి అవసరమని అన్నారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా మునిసిపల్ పారిశుధ్య కార్మికుల సంఘాన్ని బాపట్లలో ఏర్పాటు చేసి వారి సమస్యల కోసం పోరాటం చేశారని అన్నారు. ఇప్పటికీ బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం ప్రాంతంలో ఆయనను స్ఫూర్తిగా కొన్ని కుటుంబాల్లో వారి పిల్లలకు శేషశాస్త్రి అని పేర్లు పెట్టుకున్నవారు ఎంతోమంది ఉన్నారని అన్నారు. నేటికీ ఉప్పరపాలెం ప్రాంతంలో శేషశాస్త్రి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ ఉంటారన్నారు. శేషశాస్త్రి భావాలను అలవర్చుకుని నేటి కమ్యూనిస్టు నాయకులు ప్రజా ఉద్యమాలు కొనసాగించాలని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం ఊపందుకుంటున్న రోజుల్లో, పీడిత, తాడిత జనావళి కోసం జరుగుతున్న పోరాటంలో అనేక మంది కమ్యూనిస్టు యోధులు భాగస్వాములు అయ్యారని అన్నారు. వారిలో బాపట్ల ఉప్పరపాలెంకు చెందిన శేషశాస్త్రి కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ ముందుకు నడిచారని అన్నారు. 1947లో తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న తరుణంలో కమ్యూ నిస్టు నాయకులపై అప్పట్లో ఆర్డినెన్స్ జారీ అయిందని, అందులో శేషశాస్త్రి పేరును మల్బరీ పోలీసులు ప్రధానంగా పేర్కొన్నారని అన్నారు. పోలీసులు చేస్తున్న దాడులను తట్టుకోలేక ఓ అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారంపై పోలీసులు శేషశాస్త్రిని పట్టుకుని 1952 మే 12న కాకుమాను మండలం బికె పాలెం వద్ద చింతల తోపులో శేషశాస్త్రిని చెట్టుకు కట్టేసి అత్యంత పాశవికంగా కాల్చిచంపారని చెప్పారు. సరిగ్గా 73ఏళ్ల క్రితం శేషశాస్త్రి పోలీసుల తూటాలకు బలయ్యారని అన్నారు. అతి చిన్న వయసులోనే చివరి వరకు పేదల కోసమే పోరాటం చేసి అమరుడయ్యాడని అన్నారు. నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ చేగువేరాలాంటి ప్రపంచ విప్లవకారుల, శేషశాస్త్రి మొదలుకొని నంబాల కేశవరావు వరకు మన దేశంలో కమ్యూనిస్టు నాయకుల త్యాగాన్ని గుర్తు చేశారు. కామ్రేడ్ శేషశాస్త్రి, కొల్లా వెంకయ్య ఉద్యమస్ఫూర్తితో నల్లమడ రైతు ఉద్యమాన్ని కొనసాగించి రైతు సమస్యలపై పోరాడుతున్నామని అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్ మాట్లాడుతూ శేషశాస్త్రి స్ఫూర్తితో ప్రజలు ఉద్యమిస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కుల నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన శేషశాస్త్రి నిమ్న జాతులకు సమాజంలో ప్రత్యేక స్థానం కల్పించేందుకు పోరాటం చేశారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ మాట్లాడుతూ శేషశాస్త్రి ఉద్యమ స్ఫూర్తితో నేడు కమ్యూనిస్టులు ఉద్యమం నడిపితేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. జాతీయ, కుల, మత, లింగ బేధం లేకుండా రైతు, కూలీ, యువజన, విద్యార్థి ఉద్యమాలకు ఆయన ప్రాణం పోశారని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు కమ్యూనిస్టులు ఉద్యమించాలని అన్నారు. తొలుత చివుకుల శేషశాస్త్రి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీల నాయకులు అరుణపతాకాలను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. సభకు ముందు కె శరత్, కోట వెంకటేశ్వరరెడ్డి విప్లవ గీతాలు ఆలపించారు. సభలో కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు కృష్ణ, సిపిఐ ఎంఎల్ రేపల్లె ప్రాంత నాయకురాలు మండవ శోభారాణి, పొందుగుల మస్తాన్‌రావు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గుదే రాజారావు మాట్లాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి కొండయ్య, టి కృష్ణమోహన్, నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, కె నాగేశ్వరరావు, ఐద్వా నాయకురాలు సుభాషిణి, ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆచార్య నాగార్జునుడితో బౌద్ధ ధర్మానికి పునర్జీవం

ఆచార్య నాగార్జునుడి జన్మస్థలం యాజలిలో విగ్రహావిష్కరణ

ఆచార్య నాగార్జునుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జె వెంకట మురళి

ప్రజాశక్తి - కర్లపాలెం

బౌద్ధ ధర్మం, సంస్కృతి ఆచార్య నాగార్జునుడుతో పునరుజ్జీవం పోసుకుంటూ విరాజిల్లడం అభిలషణీయ మని కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. ఆచార్య నాగార్జునుడి జన్మస్థలమైన మండలంలోని యాజలి గ్రామంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సంస్థ ఏర్పాటు చేసిన ఆచార్య నాగార్జునుడి విగ్రహాన్ని ఆయన గురు వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య నాగార్జునుడి శూన్య వాదంతో భారత్ ఐన్ స్టైన్‌గా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. భారత దేశంలో 2వ బుద్ధుడుగా ప్రాచుర్యం పొందారని అన్నారు. స్నుహలేఖ, రత్నావళి వంటి కావ్యాలను రాసిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ప్రపంచ తత్వవేత్తగా ఎదిగి సమాజానికి మార్గ నిర్దేశించేశారని వివరించారు. నాగార్జునుడు రెండు వేల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలోనే జన్మించారని చరిత్రను గుర్తు చేశారు. బుద్ధుడు, నాగార్జునుడు నడిచిన భూమిలో పర్యటించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. నాగార్జునుడి కావ్యాలను శాతవాహన చక్రవర్తి ప్రాచుర్యంలోకి తెచ్చారని అన్నారు. ఆనాటి సంస్కృతి, సంప్రదాయాలను ప్రజలు విస్మరించరాదని అన్నారు. నాగార్జునుడి పేరుతోనే నాగార్జునసాగర్ డ్యాంను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. ఆనాటి తవ్వకాల్లో నాగార్జునుడి వస్తువులు వెలుగులోకి రావడంతో మ్యూజియం ఏర్పాటైందన్నారు. ఆయన పేరుతోనే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఆయన గొప్ప చరిత్రకారుడని కొనియాడారు. బుద్ధుడి బోధనలను క్షేత్రస్థాయిలో తీసుకొని వెళ్ళిన గొప్ప మేధావిగా అభివర్ణించారు. ఆయన జన్మించిన గ్రామాల్లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గ్రామస్తులకు గొప్ప భాగ్యమన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డీఒ లవన్న, డిపిఓ ప్రభాకరరావు, ఎంపిడిఒ ఎ శ్రీనివాసరావు, తహశీల్దారు సుందరమ్మ, ఎంఈఓ విజయశ్రీ, సర్పంచ్ నాదెండ్ల భాను ప్రసాద్, ఉపసర్పంచ్ ఇక్కుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల విద్యార్థులకు సత్కారం

10వ తరగతి విద్యార్థులను సత్కరిస్తున్న రోటరీ సభ్యులు

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు, పంగులూరు మండలాల్లో ఇటీవల నిర్వ హించిన 10వ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం పొంది న 14 మంది విద్యార్థులకు స్థానిక రోటరీ భవన్లో గురు వారం సత్కారం చేశారు. ఈ విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్, పుస్తకాల బ్యాగులు, వాటర్ బాటిల్, పెన్నులు బహూకరించారు. బేసిక్ ఎడ్యుకేషన్ లిటరసీ జోన్ చైర్మెన్, రొటేరియన్ తోటకూర వెంకటనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులంతా కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలకు ఎదగాలని, తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని చెప్పారు. బాపట్ల జిల్లాలో మొదటి స్థానం పొందిన ఎన్ హర్షిత (596), పర్చూరు ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఇంటర్మీడియట్లో (975) సాధించిన ఎస్‌కె సమీరాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్, కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానందరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ తేళ్ల రమేష్ చంద్ర, సభ్యులు మాదిరాజు రామ్మోహన్రావు, పాబోలు ఉదయభాస్కర్, పాబోలు వెంకటేశ్వర్లు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కెఎస్ఆర్కె ప్రసాద్, నాగబైరు శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, మున్నంగి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎం ఆంజనేయులు

200 రోజులు ఉపాధి పని కల్పించాలి

ప్రజాశక్తి - మెదరమెట్ల

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని దినాలను 200 రోజులకు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆయన పి గుడిపాడు గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో గురువారం మాట్లాడుతూ పని దినాలు 200కు పెంచాలని, స్లిప్పులు ఇవ్వాలని, కూలీలకు రావలసిన అలవెన్సెస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అగస్టీన్

ఉపాధి కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - వేమూరు

ఉపాధి కూలీలకు గత 8 వారాలుగా వేతనాలు విడుదల కాక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఆగస్టీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చుండూరు మండలంలో ఉపాధి పని ప్రదేశాలను గురువారం పర్యటించి ఉపాధి కార్మికులతో మాట్లాడారు. కూలీలు పలు సమస్యలు తమ దృష్టికి తెచ్చారని అన్నారు. యోగాతో కడుపు నిండదని, వేతనాలు విడుదల చేస్తేనే కడుపు నిండితుందని అన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు ఉపాధి పని కల్పించాల్సి ఉండగా ఎక్కడా అమలు జరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధికి గత ఏడాది కంటే ఈ ఏడాది నిధులు తగ్గించిందని ఆరోపించారు. మేట్లుకు పారితోషకం పునరుద్ధరించాలని, పనిలో గాయాలైతే కనీసం మెడికల్ కిట్స్ కూడా ఇవ్వడం లేదని, పలుగు, పార పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కూలీలు ఉన్నారు.

చెక్కు అందజేస్తున్న టిడిపి నాయకులు వాసురెడ్డి

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - సంతమాగులూరు

సంతమాగులూరు గ్రామానికి చెందిన అట్లా భారతికి సిఎం సహాయనిధి నుండి రూ. 1.82లక్షల విలువైన చెక్కును గురువారం తెలుగుదేశం నాయకులు చేవూరి వాసురెడ్డి అందజేశారు. భారతి గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో మంచానికే పరిమితమైంది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు సిఎం సహాయ నిధి మంజూరైందని వాసురెడ్డి తెలిపారు. తమ కుటుంబాన్ని ఆదుకున్న సిఎం చంద్రబాబుకు, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికు మార్‌కు భారతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ నేతాజి

పారిశుధ్య పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలో పారిశుధ్యం మెరుగుపర్చడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఒ నేతాజీ, డిప్యూటీ ఎంపిడిఒ లింగిశెట్టి కృష్ణ అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం నాడు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడానికి చేపట్టాల్సిన చర్యలు గురించి పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర గురించి సమీక్ష చేపట్టారు. కార్యక్రమంలో నిర్వహించాల్సిన పనుల గూర్చిన ప్రణాళికను సిబ్బందికి వివరించారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై దృష్టి సాధించి గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలకు తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు.

న్యాయవాదులు ప్రజల కోసం పనిచేయాలి

హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ కె.మన్మథరావు

ప్రజాశక్తి - శింగరాయకొండ

న్యాయవాదులు ప్రజల కోసం పనిచేయాలని, వారికి న్యాయం చేస్తే ఆ ఆనందం ఎక్కడా దొరకదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె.మన్మథరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నుంచి కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అవుతున్న సందర్భంగా స్థానిక గంజివారి కళ్యాణమండపంలో డాక్టర్ కె.మన్మథరావుకు గురువారం రాత్రి ఆత్మీయ పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్మథరావు మాట్లాడుతూ శింగరాయకొండలో తాను న్యాయవాదిగా ఉన్న సమయంలో ఇక్కడ కోర్టు అవసరమని తాను భావించినట్లు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తిగా శింగరాయకొండలో కోర్టు ఏర్పాటు చేయడంలో తాను కృషి చేసినట్లు తెలిపారు. కొందరు న్యాయవాదులు శింగరాయకొండ కోర్టులో టంగుటూరు, జరుగుమల్లి, కొండపి, పొన్నలూరు కలిపినట్లు తనపై నిందలు వేస్తున్నట్లు తెలిపారు. వాస్తవంగా కోర్టు ఏర్పాటు అనేది హైకోర్టు, ప్రభుత్వం నిర్ణయమని తెలిపారు. ఆ రెండు నిర్ణయాలు మేరకే ఇక్కడ కోర్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను న్యాయవాదిగా ఉన్న సమయంలో జన విజ్ఞాన వేదికలో పనిచేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల పోరాటాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. వినియోగ దారుల ఫోరంలో కేసులు నమోదు చేయించినట్లు వివరించారు. తాను చిన్నతనం నుంచి ఒకే ఆలోచన, ఒకే ముందు చూపుతో ముందుకు పోయినట్లు తెలిపారు. మూడు సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా 13 వేల కేసుల్లో తీర్పు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. న్యాయవాదులు ప్రజల న్యాయం కోసం పనిచేయాలన్నారు. భారతదేశంలోనే కేసులు పరిష్కారంలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం, కర్ణాటక మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. అలాంటి కర్ణాటక తాను బదిలీ అవుతున్నందుకు ఆనందంగా ఉందని వివరించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ మన్మథరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నూకసాని సుబ్బారావు, న్యాయవాదులు మేకల రామ్మూర్తి, సుందర్, పంగులూరి గోవిందయ్య దాసరి శ్రీనివాసరావు, నూకసాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జస్టిస్ మన్మథరావును సన్మానిస్తున్న ప్రజలు



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ కె.మన్మథరావు

పొగాకు సాగు రైతులకు శాపమా..?

పొగాకు సాగు రైతులకు శాపంగా మారింది. బర్లీ పొగాకు రైతులైతే కుదేలయ్యారు. ఈ ఏడాదిపొగాకు సాగు,ఉత్పత్తి, బోర్డులో కొనుగోలు ప్రక్రియ, గిట్టుబాటు ధర రైతుల పెట్టుబడులు తదితర అంశాలను పరిశీలిస్తే పొగాకు సాగు రైతులకు శాపంగానే పరిణమిస్తోంది. పర్చూరు ప్రాంతం వీరన్నపాలెంకు చెందిన పొగాకు రైతు ఉప్పుటూరి సాంబశివయ్య (42) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పల్నాడు జిల్లా చాగంటివారి పాలెంకు చెందిన ఆళ్ల ఆదినారాయణ (45) పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నంద్యాల జిల్లా భోజనం గ్రామ రైతు రాముడు ఉరేసుకుని తనువు చాలించారు. దుద్దుకూరుకు చెందిన నక్క శామ్యూల్ పురుగుమందు తాగి చావు బతుకుల మధ్య ఊగిసలాడుతున్నాడు. వర్జీనియా పొగాకు గత సంవత్సరం కిలో రూ.265 సగటు ధర పలికింది. ఈ ఏడాది రూ. 240 దిగజారింది. ప్రస్తుతం రూ.200 పడిపోయింది. లోగ్రేడ్ పొగాకు కొనుగోలు ఇంకా ప్రారంభించకపోవడం గమనార్హం. ధరల తగ్గుదల వల్ల ఈ ఏడాది ఒక్కొక్క బ్యారెన్‌కు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల మేర నష్టం వచ్చే అవకాశం ఉంది. దీంతో 99 శాతం మంది రైతులు నష్టాల పాలవుతారని విశ్లేషణలు ఉన్నాయి. సిగరెట్లు,సిగార్లలో ఉపయోగించే ఈ పొగాకు రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లాలో అత్యధికంగా సాగవుతుంది. వైట్ మరియు బ్లాక్ బర్లీ పొగాకు ఈ ఏడాది 80, 000 ఎకరాల్లో సాగు చేశారు. ప్రకాశం జిల్లాతో పాటు బాపట్ల, గుంటూరు, నంద్యాల గోదావరి జిల్లాల్లో పంట విస్తారంగా సాగు చేశారు. పొగాకు కొనుగోళ్లలో ఐటిసి, గాడ్ఫ్రే,ఫిలిప్స్ లాంటి కంపెనీలు అగ్ర భాగాన ఉన్నాయి. గతేడాది ఐటిసి కంపెనీ ఒక్కటే పొగాకు ద్వారా రూ.20 వేల కోట్లు ఆదాయం గడించింది. కేంద్ర ప్రభుత్వానికి రూ. పదివేల కోట్లు విదేశీ మారకద్రవ్యం లభించింది, మరో రూ.20 వేల కోట్లు ఎక్సైజ్ డ్యూటీ ద్వారా ఆదాయంగా వచ్చింది. పొగాకు బోర్డు వద్ద పొగాకు రైతులకు సంబంధించిన మూలధనం రూ వెయ్యి కోట్లు మూలుగుతోంది. గత ఏడాది బర్లీ పొగాకు ధర క్వింటా రూ. 20,000 పలకడంతో రైతులు ఉత్సాహంతో ఏడాది ఎక్కువగా సాగు చేశారు. సాగు విస్తీర్ణం పెరిగిందని పొగాకు కంపెనీలు కొనుగోలు ఆపేశాయి. దీంతో దిక్కుతోచక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ పాటికే ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మరో రైతు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు.

కనీస ధర రూ.18 వేలు గా నిర్ణయించాలి

ఈ ఏడాది రైతులు బర్లీ పొగాకు 80000 ఎకరాల్లో సాగు చేశారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, చిన్న సన్నకారు రైతులు అత్యధిక శాతం సాగు చేశారు. సేద్యం ఖర్చు, ఎరువులు పురుగుమందులు, కౌలు తదితర ఖర్చులు కలిపి ఎకరాకు రూ 125,000 నుంచి రూ 1,50,000 వరకూ ఖర్చు అయినట్లు అంచనా. దిగుబడి పది నుంచి 12 క్వింటాళ్ల మేర వచ్చింది. క్వింటాకు రూ.12, 000 ధర లభిస్తే పెట్టుబడులు మాత్రమే వస్తాయి. రూ.18000 పలికితేనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కనీస ధర రూ.18 వేలుగా నిర్ణయించాలి.

కంపెనీలు ఏమంటున్నాయంటే...

రైతులు ఎక్కువగా సాగు చేస్తారు.దిగుబడి పెరిగింది. బ్రెజిల్,టాంజేనియా, చైనా వంటి దేశాల్లో పంట బాగా పండింది తమకు కావాల్సిన సరుకు అక్కడే దొరుకుతుంది.కాబట్టి గత సంవత్సరం కొన్న ధర ఇవ్వలేమని చెబుతున్నారు. అందిన కాడకి కొనుగోలు చేసి స్టాక్ చేసుకునేలా ఐటిసి, గాడ్ ఫ్రీ, ఫిలిప్స్ ఈ వ్యాపారంలో ఉన్నాయి. రైతుల అవసరాలను,ఐక్యత లేకపోవడాన్ని ఆసరా చేసుకుని అమాంతం ధరం తగ్గించారు. నష్టానికి అమ్ముకోవాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యేలు భరోసా ఇచ్చారు.రైతులకు అండగా ఉంటామని పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ కమిషనర్ ఢిల్లీరావు పేర్కొన్నారు. ఇది రైతు ప్రభుత్వం కంపెనీ మెడలు వంచైనా పొగాకు కొనిపిస్తామని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. 20 మిలియన్ల కిలోలు ఐటిసి, జిపిపి కొనాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. మొన్న వ్యవసాయ శాఖ మంత్రి మార్టూరులో లోగ్రేడ్ పొగాకు క్వింటా రూ. 6 వేలు, గ్రేడ్ పొగాకు క్వింటా రూ 12 వేలు చొప్పున కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి వస్తే వీరు చెప్పినట్లు 5 క్వింటాళ్లు రూ.12 వేల లెక్కన రూ.60వేలు, మరో 5 క్వింటాళ్ల రూ.6వేల లెక్కన రూ. 30 వేలు మొత్తం రూ.90 వేలు మాత్రమే వస్తుంది. ఎకరా పెట్టుబడి ఖర్చులు రూ 1.25 లక్షలు అయ్యాయి. రూ 90 వేలు వస్తే పెట్టిన పెట్టుబడికి రూ 35 వేలు నష్టం వస్తే ఆ కుటుంబం ఎలా జీవించాలి. రైతులు,వ్యాపారులు అందరూ కావాలి నాణ్యతను బట్టి రూ.12,500 కొనుగోలు చేయాలని సిఎం ఆదేశించారు. వ్యవసాయ బడ్జెట్ రూ 48,341 కోట్లు.ధరల స్థిరీకరణ కోసం రూ.300 కోట్ల కేటాయించలేరా. ఏప్రిల్ 29న కమిటీ వేశారు ప్రతిపాదన రిపోర్ట్ చేయాలన్న అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు రమేష్, నాగలక్ష్మి, జ్యోతి,వంశీకృష్ణ,ఎన్ శ్రీనివాస్ రెడ్డి తో కమిటీ ఏర్పాటు చేశారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి పొగాకు కొనుగోలుపై ప్రకటన వస్తూనే ఉంది.రైతుల నిరసన సాగుతూనే ఉంది. కమిటీలు రిపోర్టులు పంపుతూనే ఉన్నారు బడ్జెట్లో కేటాయింపులు జరిగాయట, వ్యవసాయ మంత్రి, ముఖ్య మంత్రి అందరూ దీని గురించి సుదీర్ఘంగా ఆలోచి స్తున్నారట. అయినప్పటికీ నల్లబర్లీ పొగాకు సమస్య పరిష్కారం కాలేదట ఇదీ తంతు. కంపెనీలు, రైతులు ఇద్దరు కావాలంటే జరిగేది రైతులకు అన్యాయమే. కడుపు కాలి అడుగుతున్న రైతు, కోట్ల ఆదాయం పొందే కంపెనీ రెండు సమానం కాదు కదా. కంపెనీని అదుపులో ఉంచాలి. రైతుకు అండగా నిలవాలి. రైతుకు కనీస ధర వచ్చేలా చూడాలి

వ్యత్యాసధర పేరుతో దగా

ప్రభుత్వం ఓ ధర నిర్ణయిస్తుంది. కంపెనీలు అంతకంటే తక్కువకు కొనుగోలు చేస్తే వ్యత్యాసాన్ని రైతులకు చెల్లిస్తుంది. ప్రభుత్వాలు ఇటీవల చెబుతున్న మార్గం ఇది. ధర నిర్ణయించడంలోనే తీవ్ర లోపాలు ఉన్నాయి. వ్యాపారులు ధరలు మరింత తగ్గిస్తున్నారు. పొగాకు, మిర్చి విషయంలో గతంలో ఇదే విషయాన్ని చూశాం. పరిష్కారానికి మార్గం వ్యత్యాశ ధర కాదు. బర్లీ పొగాకు ధర ఎంఎస్‌సి రూ. 18000గా నిర్ణయించి కంపెనీ ద్వారా కొనుగోలు చేయించాలి. మార్కెట్లో అధర రాకుంటే ప్రభుత్వమే తమ సంస్థల ద్వారా కొనుగోలు చేయటం రైతులకు మేలు జరుగుతుంది.

పెంట్యాల హనుమంతరావు
రైతు సంఘం
జిల్లా ఉపాధ్యక్షుడు, ఒంగోలు

మురళీకృష్ణను సన్మానిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మండవ మురళీ కృష్ణకు సన్మానం

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పారిశ్రామికవేత్త, సామాజిక సేవకుడు మండవ మురళీకృష్ణను ఒంగోలు సంతపేటలోని శివం ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం ఘనంగా సత్కరించారు. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ శివం ఫౌండేషన్ ఏర్పాటులో మండవ మురళీకృష్ణ తోడ్పాటు ఎంతో ఉందన్నారు. మురళీకృష్ణతో పాటు ఇంకా అనేక మంది శ్రేయోభిలాషులు శివం ఫౌండేషన్ ఎదుగుదలకు తమవంతు తోడ్పాటును అందించినట్లు తెలిపారు. అనంతరం శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా ఒంగోలు నగరంలోని 300 మంది పేదలకు, అనాథలకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, గుండ్ల కమ్మ సాహితీ సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు చౌదరి, మన్నం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగాసనాలు వేస్తున్న అధికారులు

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

యోగాతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని ఎంపిడిఒ వై. మహలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా యోగా గురువు కె. శంకరరావు వివిధ రకాల యోగాసానాలు, వాటివలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం అందరూ యోగాసానాలు వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ మురళీమోహన్, సూపరింటెండెంట్ దక్షిణామూర్తి, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల తిరస్కరణ

ప్రజాశక్తి - టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి మల్లవరప్పాడు, శివపురం, గొర్లమిట్ట, మట్టిపాడు గ్రామాలకు చెందిన రైతులు 646 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 233 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.280, అత్యల్ప ధర రూ.200, సరాసరి ధర రూ.233,48 పైసలు పలికింది. పొగాకు వేలంలో 9 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నట్లు వేలం నిర్వహణా ధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి జగ్గరాజు పాలెం, ఎన్ఎన్‌కండ్రిక, , పెట్లూరు, వర్ధినేనివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 541 పొగాకు బేళ్ల అమ్మకానికి తెచ్చారు. అందులో 416 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 125 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక రూ. 280, అత్యల్ప ధర రూ.200, సరాసరి ధర రూ. 252.66 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. పొగాకు వేలంలో 19 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. తొలుత పొగాకు వేలాన్ని బోర్డు వైస్ చైర్మెన్ బొడ్డపాటి బ్రహ్మయ్య పరిశీలించారు.

యోగా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు

పుస్తక పఠనం తప్పనిసరి

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులకు పుస్తక పఠనంతో మేధస్సు అభివృద్ధి చెంది పరిజ్ఞానం లభిస్తుందని గ్రంథపాలకురాలు ధనమ్మ అన్నారు. గ్రంథాలయ వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులతో ముందుగా నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, విజ్ఞానదాయకమైన పుస్తకాలు చదివించి వారి చేత కథ చెప్పించారు. ఈ సందర్భంగా ఆర్ రూపాదేవి విద్యార్థులకు మ్యూజిక్ క్లాస్ తీసుకున్నారు. అనంతరం యోగేంద్రలో భాగంగా జి హరిప్రసాద్ యోగా శిక్షణ ఇచ్చారు. అనంతరం గత రోజులుగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు రిటైర్డ్ బ్యాంకు మేనేజర్, యోగా మాస్టర్ జి హరి ప్రసాద్ చేతుల మీదగా విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం పిల్లల్లో దాగివున్న సృజనాత్మక శక్తి వెలికి తీసేక్రమంలో క్యారమ్స్, చెస్ ఆటలు పోటీలు నిర్వహించారు. సకాలంలో సమ్మర్ క్యాంపుకు పంపుతున్న తల్లి, దండ్రులకు వస్తున్న పిల్లలకు గ్రంథపాలకురాలు దన్యవాదాలు తెలిపారు.

31న పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జూన్ నెల పెన్షన్లను మే 31న శనివారం పంపిణీ చేస్తున్నట్లు ఎంపిడిఓ వి ప్రద్యుమ్న కుమార్ గురువారం తెలిపారు. జూన్ 1న ఆదివారం రావడంతో శనివారమే పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ పొందే లబ్ధిదారులు ఇళ్ల వద్దనే అందుబాటులో ఉండి పెన్షన్ నగదు తీసుకోవాలని కోరారు. పెన్షన్లు పంపిణీ చేసే సచివాలయ సిబ్బంది సకాలంలో పెన్షన్లను పంపిణీ చేయాలని ఆదేశించారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - అద్దంకి

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జస్ కోర్టు హాల్లో పోష్ చట్టంపై అవగాహన నిర్వహించారు. పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు (నివారణ, నిషేధం, పరిహారం) చట్టం 2013పై సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డి నాగ వెంకట లక్ష్మి న్యాయవాదులకు, పారా లీగల్ వాలంటీర్లకు అవగాహన కలిగించారు. ఈ చట్టం గురించి అవగాహన కల్పించడం ద్వారా పని ప్రదేశంలో మహిళలకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించవచ్చని, లైంగిక వేధింపులు నివారించవచ్చని తెలిపారు. పోష్ చట్టం పని ప్రదేశంలో లైంగిక వేధింపులను నివారించడానికి, నిషేధించడానికి, ఫిర్యాదులు పరిష్కరించడానికి రూపొందించారని తెలిపారు. ఈ చట్టం అన్ని రకాల పని ప్రదేశాలకు వర్తిస్తుందని అన్నారు. ప్రతి సంస్థలోనూ లైంగిక వేధింపుల ఫిర్యాదులను విచారించడానికి, పరిష్కరించడానికి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా విచారణ జరిపి ఆరోపణ చేసిన మహిళకు న్యాయం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు, కుటీర పరిశ్రమ, కూలి పని చేసే, మహిళలందరికీ ఈ చట్టం వర్తిస్తుందని తెలిపారు. పోష్ చట్టం ప్రకారం ఏదైనా నిబంధనను ఉల్లంఘించినా లేదా ఉల్లంఘించడానికి ప్రయత్నించినా యాజమాన్యంపై గరిష్ఠంగా రూ.50వేలు జరిమానా విధిస్తారని తెలిపారు. పోష్ చట్టాన్ని పాటించకుండా యజమాని దోషిగా తేలితే మొదటిసారి విధించిన శిక్షకు రెండు రెట్లు విధించడంతోపాటు వారి వ్యాపార లైసెన్స్ రద్దు చేస్తారని తెలిపారు. ఈ చట్టం గురించి న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొని వచ్చని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దగంజాం - కొత్తగొల్లపాలెం రోడ్డు నిర్మాణం

- డిఎంఎఫ్ గ్రాంట్ కింద నిధులు మంజూరు
- రూ.3.15 కోట్లు విడుదల చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

ప్రజాశక్తి - వేటపాలెం, చిన్నగంజాం

చిన్నగంజాం పెద్దగంజాం గ్రామాల ప్రజల కలను శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సాకారం చేశారు. పెద్దగంజాం నుంచి రాజుబంగారు పాలెం, ఎన్టీఆర్ వారధి మీదుగా కొత్త గొల్లపాలెం వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.15 కోట్ల నిధులు మంజూరు చేసింది. కలెక్టర్ జె వెంకట మురళి డిఎంఎఫ్ కింద నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది. వైసిపి ప్రభుత్వం హయాంలో రోడ్డు ఎలాంటి మరమత్తులు నోచుకోకపోవడంతో అస్తవ్యస్తంగా మారింది. ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్నగంజాం మండలం పెద్దగంజాం పేదల సేవలో కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే ఏలూరి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అడిగిందే

ఎన్టీఆర్ వారధి సమీపంలో పెద్దగంజాం రోడ్డు (ఫైల్ ఫోటో)

తడవుగా సీఎం చంద్రబాబు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సిఎం చంద్రబాబు హామీ మేరకు ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో కలెక్టర్ వెంకట మురళి జిల్లా మినరల్ ఫండ్ నుంచి రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేశారు. పెద్దగంజాం నుంచి రాజుబంగారుపాలెం రొంపేరు మీదుగా ఎన్టీఆర్ వారధి వరకు రూ.2కోట్లు విడుదల చేశారు. పెద్దగంజాం నుంచి కొత్త గొల్లపాలెం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.15 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోకుండా అభివృద్ధికి చర్యలు చేపట్టారు.

దశాబ్దాల కల సాకారం

మండల కేంద్రంకు పెద్దగంజాంకు సంబంధాలు లేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే ఏలూరి ప్రజలు కష్టాలె చూసి చెలించారు. తనను గెలిపిస్తే దశాబ్దాల కల నెరవేరుస్తానని, పెద్దగంజాం చిన్నగంజాం గ్రామాల మధ్య ఎన్టీఆర్ వారధి నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. తాను గెలిచిన తర్వాత మళ్లీ ఓటు అడిగేందుకు ఆ బ్రిడ్జి పైనే నడిచి వస్తానని హామీ ఇచ్చారు. అఖండ విజయం సాధించిన ఎమ్మెల్యే ఏలూరి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టుబట్టి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి 70 ఏళ్ల ప్రజల స్వప్నాన్ని నెరవేర్చారు. రొంపేరు సమస్యకు పరిష్కారం చూపారు. రొంపేరు ఎన్టీఆర్ వారధిపై నడుచుకుంటూ వెళ్లి ప్రజలను ఓటు అడిగారు. ఈ రెండు ప్రాంతాలను కలుపుతూ రహదారి నిర్మాణం చేపట్టారు.

ఖరీఫ్ సమీపిస్తున్నా మరమ్మతులు లేని కాల్వలు

- భారీ వర్షాలు పడేలోపు పనులు చేస్తే మేలు
- మొదలుకాని జంగిల్ క్లియరెన్స్ పనులు
- షట్టర్ల శిధిలావస్థ చూసి రైతుల ఆందోళన
- పెనుమూడి కాల్వలో పేరుకున్న గుర్రపు డెక్క

తూటికాడతో నిండిన పంట కాల్వ

ప్రజాశక్తి - రేపల్లె

ఖరీఫ్ ఆరంభంలోనే తుఫాన్ ప్రభావంతో గతేడాది రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రధానంగా పంట కాల్వల నుంచి వరద నీరు బయటకు వెళ్లకపోవడంతో నాట్లు వేసిన మొదటి దశలోనే రూ.లక్షల నీటిపాలైంది. వారం రోజులపాటు వర్షంలోనే పైరు నీట మునగడంతో నష్ట తీవ్రత పెరిగింది. ఐదేళ్లుగా కాలువలకు మరమ్మతులు చేయకపోవడంతో సమస్య ఎదురైంది. ఈసారైన మోక్షం లభిస్తుందని అనుకుంటే మే నెలలో పనులు చేపట్టాల్సి ఉంది కానీ అక్కడక్కడ పనులు చేపట్టారే తప్ప పూర్తిస్థాయిలో పనులు జరగటం లేదు. ఖరీఫ్ సీజన్ దగ్గర పడుతున్న నేటికీ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టలేదు. దీంతో ట్రైల్యాండ్ భూములకు సాగునీరందడంపై అనేక సందేహాలు నెలకొన్నాయి. గుర్రపు డెక్క, పూడిక తీత పనులకు ప్రభుత్వం గతేడాది ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. అందుబాటులో ఉన్న నిధులతో నామమాత్రంగా పనులు చేపట్టారు. ఏటా గుర్రపుడెక్క, జంగిల్ క్లియరెన్స్ పనులు ఆలస్యంగా మొదలు పెట్టడం, వర్షాలు పడటంతో ఆపేయడంతో పూర్తిస్థాయిలో పనులు చేయడం సాధ్యపడటం లేదు. సబ్ డివిజన్లో ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంతో గతేడాది మాదిరిగానే శివారుకు సాగునీరు అందే పరిస్థితులు పునరావృతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాలువలో సాగు నీరు పారుదల కోసం అన్నదాతలు అనేక ఇబ్బందులు పడ్డారు. పంటను కాపాడుకోవడం కోసం ఆయిల్ ఇంజిన్లపై ఆధారపడి ఎకరాకు రూ.5వేలకు పైగా ఖర్చు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ త్వరలో ప్రారంభం కానున్నా కాలువల మరమ్మతులు చేపట్టలేదు. భారీ వర్షాలు కురవక ముందే పనులు మొదలుపెట్టేలా అధికారులు చూడాలని రైతులు కోరుతున్నారు.

శిథిలవస్థలో షెల్టర్లు

అలపర్రు కాలువ, పల్లపట్ల మొండి కాలువ, ప్రజ్ఞ కాలువ షెల్టర్లు శిథిలవస్థకు చేరి దెబ్బతిన్నాయి. గత రెండేళ్లగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న జలవనరుల శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి చూడలేదు. మే నెలలో ప్రారంభించాల్సిన పనులు ఇంతవరకు ప్రారంభించలేదు. షెల్టర్లు మరమ్మత్తులు చేయకపోతే రైతులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

రూ.2కోట్ల నిధులు మంజూరు

రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో రూ.2కోట్ల విలువైన పనులు మంజూరైనట్లు ఇరిగేషన్ డిఇ జె దీనదయాల్ తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల వల్ల పనులు మొదలు పెట్టలేదు. ఒక్క వారంలో పనులు మొదలు పెడతాయని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా కాలువల పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

డిఇ జె దీనదయాల్

నాలుగేళ్లుగా ఇబ్బంది పడుతున్నాం

పంట కాలువల విషయంలో గత నాలుగేళ్లగా ఇబ్బందులు పడుతూనే ఉన్నామని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య తెలిపారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన రైతే రాజని చెప్పుకోవడం తప్ప రైతుకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రస్తుతం ప్రధాన కాలువలు, ఉప కాలువలు, మురుగు కాలువలు తూటికాడ, చెత్తతో నిండి ఉన్నాయి. సత్వరం పూడిక తొలగించాలని అన్నారు. లేకుంటే మొదట్లో ఉన్న పొలాలకు అధిక నీరు, చివరన ఉన్న వాటికి అసలు నీరు రాదని అన్నారు. ఈ రెండు నష్టమేనని అన్నారు. సాగు మొదటి దశలో ఆకస్మిక వానలు కురిస్తే నీటిని బయటకు పంపడం కష్టమవుతుందని అన్నారు. అప్పుడు సాగుకు నష్టం జరుగుతుందని అన్నారు. సత్వరం నీటి పారుదల విభాగం అధికారులు మరమ్మతులు చేపట్టాలి.

వి వెంకటరామయ్య

అర్హత గల పేదలకు పింఛన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఎన్నికల హామీల్లో భాగంగా 50ఏళ్ళు నిండిన బిసి, వికలాంగులు, ఒంటరి మహిళలు, అన్ని వర్గాల్లో ఉన్న వృద్ధులకు పింఛన్లు అందజేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని వైసిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య అన్నారు. గుళ్లపల్లిలోని వైసీపీ ఇన్చార్జి డాక్టర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో డాక్టర్ గణేష్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన అందరికీ వెంటనే పెన్షన్లు అందజేస్తామన్న హామీ నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అమరావతి రాజధాని అభివృద్ధి ముసుగులో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల హామీలను

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్య

వదిలేశారని విమర్శించారు. నాడు మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రజలకు అర్జీలు పెట్టుకున్న వెంటనే సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా కొత్త పింఛన్లు అందజేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం ప్రజల తరఫున గట్టిగా పోరాటం చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఈవూరి గణేష్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవటానికి తామంతా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యార్లగడ్డ మదన్, చెరుకుపల్లి వైసిపి మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, వైసీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వంగర భాను, రేపల్లె వైసీపీ సీనియర్ నాయకులు పీటా మోహన్, రేపల్లె వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షుడు గాలిమోటి రాజశేఖర్, వైసిపి సీనియర్ నాయకుడు ఈవూరి పాపారావు, వైసీపీ దివ్యాంగుల నాయకులు బొమ్మిడి శ్రీనివాసరావు, శీలం శివగంగ పాల్గొన్నారు.

ఎస్ఐల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అమృతలూరు

ఎస్ఐ కుంచాల రవితేజ

మండల నూతన ఎస్ఐగా కుంచాల రవితేజ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన సాధారణ బదలీల్లో భాగంగా అద్దంకి నుండి అమర్తలూరుకు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన జానకి అమరవర్ధన్ కొల్లూరు ఎస్సైగా బదలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రవితేజకు పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలైన కోడిపందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలో ఎక్కడైనా పేకాట, కోడిపందాలు వంటి జూధాలు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

ఎస్ఐ జి శ్రీనివాసరావు

వేమూరు : నూతన ఎస్ఐగా జి శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎక్కడ పని చేసిన రవికృష్ణ బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్లగా సంతమాగులూరు ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీనివాసరావు సాధారణ బదిలీపై వేమూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గ కేంద్రం కావడంతో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల మానప్రాణ రక్షణకై నిరంతరం పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు.

సర్వే నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉపాధ్యాయులు

ప్రత్యేక అవసరాలు కలిగిన వారి గుర్తింపు సర్వే

ప్రజాశక్తి - బట్టిప్రోలు

ఎపి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల గుర్తించుటకు సర్వే నిర్వహిస్తున్నట్లు ఐఈడి టీచర్ డి మీరు ఇవాంజెలిన్ అన్నారు. ఐలవరం, అద్దేపల్లి గ్రామాల్లో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి సర్వే చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 13 నుండి జూన్ 9వరకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21 రకాల వైకల్యం ఉన్న చిన్నారులను గుర్తించి వారి సమస్యలకు అనుగుణంగా పరిష్కార సూచనలు, సమగ్ర శిక్షణ అందించి ప్రత్యేక విద్య సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ మేరకు చిన్నారుల తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. సమగ్ర శిక్ష జిల్లా ఎపిసి ఎం నాగిరెడ్డి సమక్షంలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ మట్ట జ్యోత్స్న ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎంఇఒ పులి లాజర్, నీలం దేవరాజ్ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని చెప్పారు. తల్లి, దండ్రులు చిన్నారుల పట్ల తగిన శ్రద్ధ వహించి ఐడి ఉపాధ్యాయులకు వివరాలను తెలియజేయాలని అన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన ప్రతిభావంతులకు అవసరమైన పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉపరకణాలతో బోధన వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. మానసిక, శారీరక స్థితి మెరుగవుతుందని అన్నారు. పిజియో థెరఫీ వల్ల శారీరక వ్యాయామం మేలు చేస్తుందని అన్నారు. సమగ్ర శిక్ష అందిస్తున్న ప్రత్యేక విద్యా పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె రత్నాకర్, అంగన్వాడీ కార్యకర్త రూపారాణి ఉన్నారు.

బైటమంజులూరులో వేసవి శిక్షణ

ప్రజాశక్తి - పంగులూరు

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ఉపాధ్యాయులు

మండలంలోని బైటమంజులూరులో గురువారం వేసవి శిక్షణ క్యాంపు ప్రారంభమైంది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల్లో జరిగిన కార్యక్రమానికి గణిత అధ్యాపకులు డాక్టర్ ఎస్ లెనిన్ బాబు హాజరయ్యారు. 7, 8, 9, 10 తరగతులకు చెందిన 30మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఇచ్చిన లెక్కలను వేగంగా సాల్వ్ చేసిన విద్యార్థులకు లెనిన్ బాబు కొంత నగదు బహుమతి ఇచ్చి ప్రోత్సహించారు. ఉదయం జరిగిన రెండు గంటల క్లాసులో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షణ ప్రారంభానికి ముందు జరిగిన ప్రారంభ సభకు ధేనువకొండ ఆదిశేషం రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లెనిన్‌బాబు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు వేసవి కాలంలో ఖాళీగా కూర్చోకుండా వారికి ఇష్టమైన సబ్జెక్టులో పాఠాలు నేర్చుకోవటం ఎంతో మంచిదని అన్నారు. పాఠాలతో పాటు అనేక మంచి విషయాలు ఇక్కడ నేర్పిస్తామని అన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు అనేక పెడదారులు పడుతున్నారని, వాటికి దూరంగా విద్యార్థులను ఐక్యపరిచి సామాజిక కోణంలో మంచి లక్షణాలు నేర్పించేందుకు వేసవి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో చక్రవరం తిరుమల్ రాజు, రిటైర్డ్ హెచ్‌ఎం ఆర్ రామాంజనేయులు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, అంగన్వాడీ టీచర్ జి సుజాత, ఎస్ లెనిన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్యాంపులో నోట్ బుక్స్, పెన్నులను చక్రవరం శ్రీనివాసరాజు (లక్కారం) బహుకరించారు. విద్యార్థులకు స్నాక్స్ కోసం సరికొండ అప్పలరాజు (నల్లోడు), చక్రవరం రమేష్ రాజు (చిన్న కన్నయ్య) పూసపాటి చిరంజీవి రాజు నగదు రూపంలో సహకరించారు.

సచివాలయాల్లో యోగా శిక్షణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఈనెల 29 నుండి 31 వరకు మండల పరిషత్ సమావేశం హాల్ నందు సచివాలయ ఉద్యోగులకు యోగా నందు ట్రైనర్లుగా శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జ్యోతిర్మయి తెలిపారు. ఎంపిడిఒ హాలులో యోగా శిక్షణ ఆయన ప్రారంభించారు. రిజిస్టర్ చేసుకున్న గ్రామస్తులకు జూన్ 2 నుండి ఆయా గ్రామాల సచివాలయాల వద్ద ఉదయం 7 నుండి 10 గంటల వరకు యోగా శిక్షణ, ప్రాక్టీస్ నిర్వహిస్తారని తెలిపారు. పిహెచ్‌సి వైద్యాధికారి నిర్మల్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కామేపల్లి ప్రవీణ్, నాగభూషణం నిర్వహిస్తారని అన్నారు.

అమృతలూరు : అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం సందర్భంగా అమృతలూరు పంచాయతీ కార్యాలయం లో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మారుతి శేషమాంబ శిక్షకులతో కలిసి యోగాసనాలు చేశారు. 47మందికి యోగా శిక్షణ అందించారు. కార్యక్రమంలో మాపద్రు ఆయుర్వేదిక్ డాక్టర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంగులూరు : యోగాలో శిక్షణ స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ పి కృష్ణకుమార్ మాట్లాడారు. యోగా చేయటం వలన శరీరంలో ఆరోగ్యం అంతమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. మనిషి దైనందిన కార్యక్రమంలో అనేక మార్పులు వస్తాయని అన్నారు. మానసిక ప్రశాంతత చేకూరి, అనేక రుగ్మతలను మనకు దూరం చేసే అవకాశం ఉందని చెప్పారు. ఎంపిడిఒ కె స్వరూపరాణి మాట్లాడుతూ జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మే 21 నుండి యోగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డి కె సుమంత్, సూపర్నెంట్ తానికొండ రమేష్, కొర్రపాటి వేణు మాధవ్, కృష్ణ పాల్గొన్నారు.

కొల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర 2025 ప్రచారాన్ని నిర్వహిస్తుందని, ఆంధ్ర ప్రదేశ్ అంతట నెల రోజులు పాటు జరిగే నిర్మాణాత్మక, ప్రభావంతమైన యోగా శిక్షణ, ధ్రువీకరణను లక్ష్యంగా పెట్టుకున్నదని అన్నారు. అందులో భాగంగా ఎంపిడిఒ సమావేశ హాలు నందు గురువారం యోగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్ నరసింహారావు పాల్గొన్నారు.

చిన్నారులతో భిక్షాటన..

ప్రజాశక్తి - అద్దంకి

చూసేందుకు చిన్న పిల్లలు. చేయి చాయి అడిగితే ఎవరు కాదనలేరు. ఆ పిల్లల రోజువారీ బిక్షాటనతో వచ్చే సంపాదనే ఆ కుటుంబాలకు జీవనాధారంగా మారింది. పట్టణ, పరిసర గ్రామాల్లో భిక్షాటన చేస్తూ చాలా మంది కనిపిస్తారు. అందులో ఆకలితో ఉన్నవారు కొంద రైతే, ఇటీవల ఆ పేదల ఆకలినీ ఆదాయంగా మార్చుకునే వాళ్ల కొందరు తయారయ్యారు. కొందరు మహిళలు చంటి బిడ్డలను సంకన ఎత్తుకుని భోజన శాలలు, బస్టాండ్ సెంటర్, ఇతర ప్రాంతాల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 3వరకు కనిపిస్తున్నారు. ఒక చంటి బిడ్డను గుడ్డ ఉయ్యాల్లో ఉంచుకొని బిక్షాటన చేస్తుంటారు. ఈ మహిళలను తమ భర్తలే సమీప గ్రామాల నుండి ద్విచక్ర వాహనాలపై వదిలి వెళ్తారని సమాచారం. మళ్లీ సాయంత్రం 3గంటలకు తమ ద్విచక్ర వాహనంపై తిరిగి తమ గమ్యస్థానాలకు తీసుకెళుతుంటారు.

వీరి చంకలో చంటి బిడ్డలు ఏడవరు

సాధారణంగా చంటి బిడ్డలు ఆకలైనప్పుడో, తమకు నచ్చిన బొమ్మలు కావాలనో ఏడుస్తుంటారు. కానీ బిక్షాటన చేస్తున్న మహిళల చంకలో చంటి బిడ్డలు ఉదయం 10 నుండి సాయంత్రం 3గంటల వరకు భిక్షాటన చేసే సమయంలో ఏమాత్రం ఏడవరు. దీనికి ప్రధాన కారణం ఏమిటో ఎవరికి అంతుపట్టడం లేదు. కానీ వీరి పిల్లల మాత్రం కదలకుండా నిద్రపోవడం విశేషం.

వీరికి అన్నీ ఉచితమే

బిక్షాటతో వచ్చే ఆదాయంతోపాటు ఇతర ప్రయోజనాలు ప్రభుత్వం, దాతృత్వం కలిగిన వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల ద్వారా అందుతుంటాయి. ఉచితంగా ఆహారం, ఇతర సహాయం అందుతుంది. అద్దంకిలోని ఎస్‌బిఐ రోడ్డులో వ్యాపారం చేసే కొమ్మాలపాటి ప్రవీణ్ సాధువులు, బిక్షగాళ్లు వచ్చిన సమయంలో భోజన ప్యాకెట్లు, అప్పుడప్పుడు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు అందిస్తాడు. ఇలాంటి సహాయంతో వారు జీవన వ్యయాలు తగ్గించుకుంటారు. ఎక్కువగా రద్దీ ఉండే ప్రాంతాల్లోనే ఉండి బిక్షాటన చేస్తారట. భిక్షాటనను వృత్తిగా చేసుకున్న కుటుంబాలు ఉండటం గమనార్హం.

నెలకు రూ.లక్ష ఆదాయం

పట్టణంలో దాదాపుగా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారితో సహా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భిక్షాటన చేసేవారు 350 నుండి 400పైగా ఉన్నారు. వీరిలో చిన్నపిల్లలకు వందల్లో బిక్షం వస్తుంటే, మహిళలు, వృద్ధులకు రూ.వెయ్యి నుండి రూ.2వేల వరకు ఉంటుందని అంచనా. గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలను ఎత్తుకునే మహిళలు మరికొంత అదనంగా బిక్షాటన చేస్తుంటారు. గర్భిణులు పిల్లలను ఎత్తుకుంటే వారిపట్ల సహాయం చేసేవాళ్లు కూడా ఎక్కువగానే స్పందిస్తుంటారట. ఇలా బిక్షాటన ద్వారా బిక్షగాళ్లందరికీ పట్టణంలో రోజుకు రూ.లక్షపైగానే బిక్షం వస్తుందని వీరిని నిశితంగా పరిశీలిస్తున్న వాళ్లు చెబుతున్న లెక్కలు. ఇలాంటి వారికి చైతన్యం కల్పించి ఉపాధి చూపించి వీరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం దృష్టిపెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

విరాళం అందజేస్తున్న దాతలు

మండపం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి రాతి ముఖ మండప నిర్మాణానికి మన్నం పావనీదేవి, ఏడుకొండలు జ్ఞాపకార్థం కుమారుడు శ్రీహర్ష, కుమార్తె శ్రీలేఖ గురువారం సింగరకొండ దేవస్థానం కార్య నిర్వహణ అధికారి మదమంచి తిమ్మనాయుడుకు రూ.1,11,116 విరాళంగా అందించారు. కార్యక్రమంలో కొమ్మాలపాటి రవికుమార్, ఆలయ అర్చకులు ఎస్ఎస్ ఆచార్యులు, సత్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ కె స్వరూపరాణి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - పంగులూరు

పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఎంపిడిఒ కె స్వరూపరాణి అన్నారు. మండలంలోని కోటపాడు, కొండమూరు, కొండ మంజులూరు, రామకూరు, పంచాయతీల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానం గురించి, పీఎం సూర్య ఘర్, యోగ ఆంధ్ర కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. కోటపాడు, కొండమూరు గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఆయా గ్రామ సర్పంచుల తోపాటు ఎంపిడిఒ స్వరూపరాణి, కొండ మంజులూరు, రామకూరు గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఈఓఆర్డి కె సుమంత్ పాల్గొన్నారు.

సినిమాహాలు పరిశీలిస్తున్న తహశీల్దారు శ్రీనివాసరావు

నిర్ణయించిన ధరకే సినిమా టికెట్లు

ప్రజాశక్తి - రేపల్లె

ప్రభుత్వం నిబంధన ప్రకారమే సినిమా టికెట్లు, సినిమా హాళ్లలో తినుబండారాలు విక్రయించాలని తహశీల్దారు మొర్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. పట్టణంలోగల శ్రీ బసవేశ్వర చిత్రాలయం, శ్రీ రాజ్యలక్ష్మి పిక్చర్ ప్యాలెస్‌ను గురువారం తనిఖీలు చేశారు. థియేటర్ యజమాలకు సూచనలు చేశారు. థియేటర్లోని మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా టికెట్ల రేట్ల విషయంలో తేడా ఉండరాదని, కొత్త సినిమా రిలీజైనప్పుడు బ్లాక్ టికెట్లను విక్రయించరాదని తెలిపారు. అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఫైర్ సేఫ్టీ విషయంలో థియేటర్లు తప్పనిసరిగా జాగ్రత్తలు, నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. సినిమా థియేటర్లో ఉండే తినుబండారాల ఆంగళ్లను పరిశీలించారు. ఎమ్మార్పీ దరకే విక్రయించాలని తెలిపారు. పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నారా? వసూలు చేస్తే రసీదు ఇస్తున్నారా? పార్కింగ్ ఫీజుకు ప్రభుత్వం నుండి అనుమతి ఉందా? అన్న విషయాలు ఆరా తీస్తూ నేరుగా పరిశీలించారు. ప్రేక్షకులకు అన్ని రకాల వసతులను థియేటర్ యజమానులు తప్పనిసరిగా సమకూర్చాలని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో పర్యావరణాన్ని కాపాడుతూ పరిశ్రమలను నడుపుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆక్వా పరిశ్రమలు, రిసార్ట్స్ యజమానులు, హెూటల్ యజమానులతో పర్యావరణ పరిరక్షణపై తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆక్వా పరిశ్రమల్లో విడుదల చేసిన వ్యర్థ పదార్థాలను నిల్వ చేయడానికి తప్పనిసరిగా అర ఎకరా భూమిని కేటాయించాలని చెప్పారు. ఆక్వా పరిశ్రమల్లో విడుదల చేసిన వ్యర్థపదార్థాలను పంట కాలువల లోకి విడుదల చేయకుండా కట్టడి చేయాలని చెప్పారు. ఇరిగేషన్ వనరులు దెబ్బతినకుండా పర్యావరణాన్ని కాపాడాలని యజమానులను కలెక్టర్ కోరారు. రొయ్య ప్రాసెసింగ్ యూనిట్లు ప్రభుత్వం ఆదేశాలను పాటించాలని యాజమాన్యాలకు చెప్పారు. రొయ్య ప్రాసెసింగ్ యూనిట్లు 45 రోజుల్లోగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఆక్వా హేచరీలు 20 ఉన్నాయని, వీటిలో ఏడు ఆక్వా హేచరీలకు లైసెన్స్ లేవని అన్నారు. లైసెన్సులు లేని హేచరీలు నెల రోజుల్లోగా లైసెన్సులు తీసుకోవాలని ఆదేశించారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

జిల్లాలో రిసార్ట్స్ యజమానులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గాజు ప్లేట్లను, గాజు బాటిల్స్ వినియోగించాలని చెప్పారు. జిల్లాలో రిసార్ట్స్ యజమానులు కోస్టల్ రెగ్యులేషన్ చట్టానికి లోబడి నిర్మాణాలు చేపట్టాలన్నారు. రిసార్ట్స్ యజమానులు పర్యాటకులకు మంచి అనుభూతి ఇచ్చే విధంగా సేవలు అందించాలని కోరారు. రిసార్ట్స్ యజమానులు పర్యాటకులకు సముద్రంలోకి ఈతకు వెళ్లే సమయంలో సూచనల బోర్డులను తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. పర్యాటకులను ఉత్సాహపరిచే విధంగా ప్లాస్టిక్ ఫ్రీ బోర్డులను రిసెప్షన్లో ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, మత్స్య శాఖ జెడి, జిల్లాపర్యాటక శాఖ అధికారి, పొల్యూషన్ బోర్డ్ అధికారులు పరిశ్రమలను, రిసార్ట్సను, హెూటళ్లను జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ అనంతరాజు, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామకష్ణ, పొల్యూషన్ బోర్డ్ ఇఇ రాఘవరెడ్డి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పంట కాల్వల మరమ్మతు పనులను

వేగంగా పూర్తి చేయాలి..

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-కర్లపాలెం, బాపట్ల జిల్లా

పంట కాల్వల పూడికతీత, మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలని జల వనరుల శాఖ ఇంజినీర్లను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. కర్లపాలెం మండలంలో కలెక్టర్ వెంకట మురళి గురువారం విస్తతంగా పర్యటించారు. రూ.12 లక్షలతో తిమ్మరాజు కాల్వ మరమ్మతు పనులకు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. కాల్వల పూడికతీత పనులను పరిశీలించారు. వ్యవసాయ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. దుకాణాల వద్ద ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నియంత్రించుకోవాలన్నారు. తదుపరి పర్యటనలో అధికారుల పద్ధతి మారకపోతే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. కలెక్టర్ వెంట జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం, డిపిఓ ప్రభాకర్, బాపట్ల ఇంచార్జి ఆర్డీవో లవన్న, డిఈ జాకిర్, ఎండిఓ ఏ శ్రీనివాసరావు, తహసిల్దార్ సుందరమ్మ, తదితరులు ఉన్నారు.

పనులు ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు

- నిర్ణీత సమయాల్లోనే మద్యం షాపులు తెరవాలి
- ఒంగోలు ఎక్సైజ్ సిఐ లీలా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మద్యం దుకాణాలు, బార్ యజమానులు నిబంధనలు అతిక్రమించి.. మద్యం విక్రయాలు జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఎక్సైజ్ సిఐ లీలా హెచ్చరించారు. నిర్ణీత సమయంలో మద్యం దుకాణాలు తెరవటం, మూసేయటం చేయాలని స్పష్టం చేశారు. బుధవారం రాత్రి క్షేత్రస్థాయిలో ఎక్సైజ్ సిబ్బందితో కలిసి ఆమె స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాలను పర్యవేక్షించారు. నిర్ణీత సమయం తర్వాత కూడా తెరిచి ఉన్న దుకాణాలను మూసేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం దుకాణాలు ఉదయం పది గంటల నుంచి రాత్రి పది గంటల వరకు మాత్రమే తెరవాలని చెప్పారు. బార్లు ఉదయం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు మాత్రమే తెరిచి ఉంచాలన్నారు. ఈ సమయాల కంటే ముందు గానీ, తర్వాత గానీ షాపులు తెరిచి ఉంచితే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జియోట్యాగ్ ద్వారా సిబ్బంది పర్యవేక్షణను ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాత్రి పది గంటల తర్వాత మద్యం షాపులు మూయిస్తున్న ఎక్సైజ్ సిఐ లీలా

డిఐఇఓ ఆంజనేయులుకు అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్ విద్య డిఐఈఓగా బాధ్యతలు స్వీకరించిన కొండపల్లి ఆంజనేయులును కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఎసి నాయకులు అభినందనలు తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారిగా అదనపు బాధ్యతపై తాళ్ళూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొండపల్లి ఆంజనేయులు గురువారం ఒంగోలు డిఐఈఓ కార్యాలయంలో విధులలో చేరారు. ఇప్పటి వరకు ఆ విధుల్లో ఉన్న ఐ. శ్రీనివాసరావు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపల్స్ సంఘం, అధ్యాపక సంఘాల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ చైర్మన్ కుమ్మరకుంట సురేష్, ప్రిన్సిపల్ సంఘ నాయకులు కెపి రంగనాయకులు, బిసి హెచ్ అల్లూరయ్య, విశ్వనాధబాబు, వెంకట్రావు, పాలపర్తి మాధవరావు, వై.గురువయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

31 నుంచి రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

12వ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ఒంగోలులోని డాక్టర్ పి.ఆనంద్ మినీస్టేడియంలో ఈనెల 31 నుంచి జూన్ 2వ తేదీ వరకు జరుగుతాయని ప్రకాశం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి.భక్తధృవుడు తెలిపారు. ఈ పోటీలకు అన్ని జిల్లాల నుంచి 500 మంది క్రీడాకారులు పాల్గొంటారని, సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్ విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. ఈ నెల 31న సాయంత్రం 3 గంటలకు ప్రారంభ కార్యక్రమం, 43, 47, 53 వయస్సు విభాగాలలో మహిళా పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఆయా జిల్లాల మేనేజర్లు జయప్రదం చేయాలని కోరారు.

మహానాడులో ఉమ్మడి ప్రకాశం నేతలు

కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు చివరి రోజు వేదికపై ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు, పర్చూరు, గిద్దలూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, ఏలూరి సాంబశివరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, డిసిసిఎంఎస్ ఛైర్మన్‌గా నియమితులైన శ్యామల కాశిరెడ్డి పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

బాలల చిత్రాలను ప్రచురించొద్దు

బాలల సంక్షేమ కమిటీ చైర్మన్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బాలల న్యాయ చట్టం 2015-సెక్షన్ 74 ప్రకారం వార్తాపత్రికలలో పిల్లలు గుర్తించదగిన ఛాయాచిత్రాన్ని ప్రోత్సహించటం, బాలల న్యాయం, పిల్లల సంరక్షణ మరియు రక్షణ చట్టం- 2015 యొక్క ఉల్లంఘన అవుతుందని బాలల సంక్షేమ కమిటీ ప్రకాశం జిల్లాచైర్పర్సన్ వేము రామాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ప్రత్యేకించి చట్టంతో విభేదంలోనూ, లేదా ఒక నేరం యొక్క బాధితుడు (ట్రాఫిక్ లేదా దుర్వినియోగం వంటివి) సంరక్షణ మరియు రక్షణ అవసరం రీత్యా - వార్తాపత్రిక, పత్రిక, న్యూ-సీట్ లేదా ఆడియో - విజువల్ మీడియాలో ఎటువంటి ఛాయాచిత్రాన్ని ప్రదర్శించకూడదన్నారు. ఆ విధంగా ప్రదర్శించిన యెడల జేజే చట్టంలోని సెక్షన్ 74 యొక్క ఉల్లంఘనగా పరిగణించి వారికి 6 నెలల వరకు జైలు శిక్ష లేదా 2 లక్షల వరకు జరిమానా లేదా రెండూ విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విభాగాలు, ఎన్జీవోలు, మరియు ఎస్పీపీసీఆర్, మరియు డిసిపియు మరియు సిడబ్ల్యుసి అధికారులు కూడా ప్రచురణను నిరోధించటంలో విఫలమైతే లేదా పిల్లల గుర్తింపును కాపాడటానికి వారి విధిలో నిర్లక్ష్యంగా ఉంటే అప్పుడు వారు కూడా ఈ విభాగం కింద బాధ్యత వహించవలసి వస్తుందన్నారు. సెక్షన్ 74 సబ్ సెక్షన్ (3)క్రింద ఉప సెక్షన్ 1 యొక్క నిబంధనలను ఉల్లంఘించిన ఏ వ్యక్తి అయినా 6 నెలల వరకు జైలు శిక్షతో శిక్షించబడతారు లేదా 2 లక్షల వరకు జరిమానా లేదా రెండింటినీ విధించవచ్చని తెలిపారు. ఇటువంటి సున్నితమైన విషయాల్లో అధికారులు, ఎన్జిఓలు, పత్రికలు నిబంధనలు పాటించాలని సూచించారు.